# ఘనంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య



**కావలి :పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 22**

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కావలి పట్టణ నాలుగోవ మహాసభ షాదీ మందిర్ లో తురక సీనయ్య, రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సిఐటియు యూనియన్ కార్మికులకు అండగా ఉండి ఆలుపెరగని పోరాటాలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని గత ప్రభుత్వం కార్మి లకు అనేక హామీలను ఇచ్చి అమలు చేయలేదని ఇప్పటికి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కార్మికులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూస్తున్నదని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. ఇటీవల నెల్లూరులో కార్మికులను కాంట్రాక్టర్ కు అప్పగించడంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించి కార్మికులు విజయం సాధించారని తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలని కూటమీ ప్రభుత్వం కార్మికుల కు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా నిర్దాక్షణంగా ఇంటికి పంపుతుందని ఇది చాలా బాధాకరమని వయస్సు పరిమితి పేరుతో తొలగించిన కార్మికుల పిల్లలను ఆక్పాస్ లో నియమించటలేదని మునిసిపల్ కార్మికుల అందరినీ పర్మినెంట్ చేయాలని కార్మికులు పోరాడుతున్నారని కార్మికులను ఉద్యోగులని చూపిస్తున్నందున సంక్షేమ పథకాలు అందడం లేదని ఉద్యోగులని మాటను రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలని సంక్షేమ పథకాలు కార్మికులకు కొనసాగించాలని కార్మికుల సమస్యలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే రేహన బేగం మాట్లాడుతూ కార్మికులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించే ఆలోచన ఈ ప్రభుత్వంలో కనపడటం లేదని అన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులు చేయించడం మాత్రం కనపడుతుందని ఈరోజు మున్సిపల్ కార్మికుల తో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్నారని తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదని మునిసిపల్ కార్మికులు ఎవరు చేయలేనటువంటి పనులు చేస్తున్నారని అలాంటి వారికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మునిసిపల్ కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని మీ పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని తెలిపారు .నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా జలదంకి బాబు, కార్యదర్శిగా వై. క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎల్ రాజ్యలక్ష్మి, పరుసు చిన్నమ్మ, జి.సినయ్య ,జాయింట్ సెక్రెటరీగా ఎం పోలయ్య, పాముల సీనయ్య, ట్రెజరర్ గా ఎస్.కె షానావాజ్ లు తోపాటు మొత్తం 24 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై కృష్ణమోహన్, ఎస్ వెంకయ్య లు తోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# నిలబడి నిలదీద్దాం.. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీని ప్రజలకు వివరిద్దాం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 22,**

నిలబడి నిలదీద్దాం.. బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీని ప్రజలకు వివరిద్దామని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అన్నారు.శుక్రవారం ఆయన అధ్యక్షతన పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశం ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో క్యూర్ కోడ్ పోస్టర్ బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన,వార్డువార్డున ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు.2014 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలు సైతం నెరవేర్చలేదని,గత ఎన్నికల్లో బాబు మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టగా హామీలు అమలు చేయకుండా అన్నివర్గాలను మోసగించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి,విపరీతంగా అప్పులు చేస్తున్నారని, అయినా సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు.సాంకేతిక కారణాల పేరిట తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధిస్తున్నారని,రాష్ట్రంలో 50ఏళ్లకు పైబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలు 69లక్షల మంది ఉండగా,ఎంత మంది మహిళలకు నెలకు రూ.1500 ఇచ్చారని నిలదీశారు. అలాగే పలమనేరు నియోజకవర్గంలో 356 కోట్లరూపాయలు 18ఏళ్ళు పైబడిన లక్షకి పైచిలుకు మహిళలకు ఎప్పుడూ చెల్లిస్తారని ఆయన డిమాండ్ చేశారు.మామిడికి ధరలు లేక తోటల్లోనే వదిలేశామంటూ నేతల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదును దాటిపోతున్నా వర్షాలు లేక ఖరీఫ్ సీజన్ లో ప్రధానపంటగా సాగు చేసే వేరుశనగ,ఇతర వర్షాధార పంటలు సాగు చేయలేక రైతులు దిక్కులు చూస్తున్నారన్నారు.వ్యవసాయ కూలీపనులు లేక కూలీలు గ్రామాలు వదిలి వలసబాట పట్టారని, 5వేల మంది రైతులని అన్నదాత సుఖీభవ అందించకుండా నష్టపరిచారన్నారు.యూరియా కృత్రిమ కొరత నెలకొనడంతో కర్ణాటక రాష్ట్రము నుండి దిగుమతి చేసుకోవలసిన దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు.పాలరేట్లు తగ్గడంతో పాడిపై జీవనం సాగిస్తున్న రైతులు మరింత ఆర్థికంగా చితికిపోయారన్నారు. మామిడికి గిట్టుబాటు ధరలు కల్పించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏటా రైతుభరోసా డబ్బులు అందేవి,పంటలు నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ,పంటల బీమా అందేవి,ఈ కూటమి ప్రభుత్వంలో సంవత్సరం రైతుభరోసా ఎగనామం పెట్టారన్నారు.అలివిగాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉన్న పథకాలపై కత్తిపెట్టిందని, కోతలు పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పలమనేరు నియోజకవర్గంలో 313 ఆరోగ్య పింఛన్లను మరియు 490 వికలాంగులకు వస్తున్న పింఛన్లను భారీగా తొలిగించారని,ఆఖరుకి వికలాంగుల్ని కూడా వదలకుండా ఏడిపించుకుని తింటున్నారన్నారు. ఇక ఆ దేవుడు కూడా మిమ్మల్ని క్షమించడని, మీ పాపాలకు పరిహారం లేదని,బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు పాలనలో చోటు చేసుకుంటున్న అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని,ప్రతి కార్యకర్త ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, మోసం చేసిన కూటమి పాలకులని నిలదీయాలని పిలుపునిచ్చారు.కులాలు,మతాలు, రాజకీయాలకు అతీతంగా త్రికరణ శుద్ధితో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని,ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కరోనా సమయంలో సైతం ఇచ్చిన హామిలన్నీ నెరవేర్చిన వైఎస్ జగనన్న విజయం కోసం రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని వెంకటేగౌడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మున్సిపాలిటీ మరియు గంగవరం,పలమనేరు, బైరెడ్డిపల్లి,పెద్దపంజాని, వి.కోట మండలాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామసర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 22**

ప్రత్యేక ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సుమారు 71.31 లక్షల విలువచేసే 1078 (ట్రై సైకిల్లు, వినికిడి యంత్రాలు,వీల్ చైర్లు,వాకింగ్ స్టిక్స్ తదితర) పరికరాలను ఆయన చేతుల మీదుగా శుక్రవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది డిసెంబర్ లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి వారి శారీరిక వైఖల్యం బట్టి పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే త్వరలో శిబిరాన్ని ఏర్పాటు చేసి అర్హులందరికీ పరికరాల అందిస్తామని పేర్కొన్నారు.ఇక ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 100శాతం పూర్తి చేసిందని,చెప్పని హామీలను సైతం నెరవేర్చి రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో భవాని,దివ్యాంగుల సంక్షేమ సంఘం సహాయక సంచాలకులు వినోద్,మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి,నాయకులు కుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు,ఖాజా, మదన్, కిరణ్, బిఆర్సి కుమార్,జనసేన నాయకులు దిలీప్, నాగరాజు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్య హక్కులపై రాజీ లేదు


*ఈఎస్ఐ హాస్పిటల్స్ పూర్తయ్యే వరకు పోరాటం*

*ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటులో రాష్ట్రం నిర్లక్ష్యం*

*వెంటనే భూములు కేటాయించాలని డిమాండ్.*

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 22**

తిరుపతి పార్లమెంట్ పరిధి, నెల్లూరు జిల్లాలో కార్మికులకు, ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలు ఏర్పాటు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్‌కి లేఖ రాశారు. ఆ లేఖకు సంబంధించి ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ సమాధానమిచ్చారు. శ్రీ సిటీలో 100 పడకల కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి సేకరణ ప్రతిపాదనను ఈఎస్ఐ కార్పొరేషన్ గత జూన్ నెలలో జరిగిన సమావేశంలో ఆమోదించిందని తెలియ జేశారు. భూ సేకరణ పూర్తయిన తర్వాత వెంటనే ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. నెల్లూరు పట్టణంలో కూడా ఈఎస్ఐ సొంత భూమిలో 100 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యామని, ఆసుపత్రి నిర్మాణం కోసం కాంట్రాక్టు ఇవ్వడం త్వరలోనే జరుగుతుందని పేర్కొన్నారు. తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రి విస్తరణకు సంబంధించి ఈఎస్ఐ కార్పొరేషన్ నిర్దేశించిన షరతుల ప్రకారం గత మూడు సంవత్సరాల్లో బెడ్ ఆక్యుపెన్సీ 70 శాతానికి మించి ఉండాలని, కానీ గత మూడు సంవత్సరాలలో బెడ్ ఆక్యుపెన్సీ తక్కువ నమోదవడంతో ప్రస్తుతం ఆసుపత్రి విస్తరణకు అరత రాలేదని చెప్పారు. అయితే భవిష్యత్తులో ఆక్యుపెన్సీ పెరిగితే విస్తరణ ప్రతిపాదనను మళ్లీ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా మంజూరైన ఈఎస్ఐ డిస్పెన్సరీల విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వం తగిన భూములు ఇవ్వడంలో ఆలస్యం చేస్తోందని, అయినా కూడా తాత్కాలికంగా అద్దె భవనాల్లో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ జనరల్ స్పష్టం చేశారు.జ ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, "తిరుపతి, నెల్లూరు జిల్లాలలో అధిక సంఖ్యలో ఉన్న కార్మికులు, ఉద్యోగులకి తగిన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఈఎస్ఐ హాస్పిటల్స్ ఏర్పాటు చాలా ముఖ్యమని అన్నారు. గతంలో ఇదే అంశంపై పార్లమెంటులో పలుమార్లు ప్రస్తావించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం ప్రారంభమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీలు కూడా తక్షణమే ప్రారంభమయ్యేలా ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి కార్మికుల సంక్షేమం పట్ల తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని కోరారు.




# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిచే ఘనంగా ప్రారంభమైన స్కిన్ వేద సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్.



**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 22**

తిరుపతిలోని స్కిల్‌వేద కార్యాలయంలో రెండు రోజుల జాతీయ స్థాయి సైబర్ సెక్యూరిటీ – ఎథికల్ హ్యాకింగ్ వర్క్‌షాప్ నేడు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను టూడా చైర్మన్ మరియు టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌ను బహుళజాతి కంపెనీ ప్రికస్ గ్రూప్ ఆధ్వర్యంలోని స్కిల్‌వేద మరియు నిజారూప ఫిన్‌టెక్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. తిరుపతిలోని వివిధ డిగ్రీ మరియు ఇంజినీరింగ్ కళాశాలల నుండి వంద మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొని విశేష స్పందన తెలిపారు. ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతిలో ఇలాంటి ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. నేటి రోజుల్లో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువత ఈ వేదిక ద్వారా పొందే జ్ఞానాన్ని సమాజానికి మేలు చేసే దిశగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. టెక్నాలజీ ఎల్లప్పుడూ సానుకూల దిశలోనే ఉపయోగించబడాలని హితవు పలికారు. ఈ వర్క్‌షాప్‌ను తిరుపతిలోకి తీసుకువచ్చినందుకు ప్రమీల్ అర్జున్ బృందం మరియు స్కిల్‌వేద చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నిజారూప ఫిన్‌టెక్ ప్రతినిధి శ్రీ ఆదం ప్రసాద్ రెడ్డి కూడా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే ప్రికస్ గ్రూప్ నుండి శ్రీ రాధే శ్యం, శ్రీ సందీప్ అవుటపల్లి, శ్రీ ధనుష్ కుమార్, శ్రీ అవినాష్, శ్రీ కృష్ణ తేజ, శ్రీ అభినయ్ రెడ్డి గార్లు కూడా హాజరై కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు. నిర్వాహకుల తరఫున మాట్లాడుతూ శ్రీ ప్రమీల్ అర్జున్, స్కిల్‌వేద కార్యాలయంలో ఇంత భారీ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని, దివాకర్ రెడ్డి గారి ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై ప్రాక్టికల్ అవగాహన కల్పించడం, భవిష్యత్తులో వారికి మంచి కెరీర్ అవకాశాలు కల్పించడం తమ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. వర్క్‌షాప్‌లో ఎథికల్ హ్యాకింగ్ బేసిక్స్, మొబైల్ %ఇ% వెబ్ అప్లికేషన్ సెక్యూరిటీ, వై–ఫై హ్యాకింగ్, రియల్ టైమ్ థ్రెట్ అనాలిసిస్, సైబర్ లాస్ వంటి అంశాలపై నిపుణులు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇస్తున్నారు. పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు మరియు కెరీర్ మార్గదర్శనం అందించబడనుంది. ఈ వర్క్‌షాప్ రేపటితో ముగియనుంది.

# రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు







**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 22 :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలా ఆనంద్,ని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ ,పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కోలా ఆనంద్, పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ సంస్థాగతంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అగ్ర నేతల బహిరంగ సభలు శ్రీ నరేంద్ర మోదీ , శ్రీ జేపీ నడ్డా ,రాష్ట్ర అధ్యక్షుల సభలు విజయవంతం చేయడంలో ఎనలేని కృషి చేశారని పలువురు కోలా ఆనంద్ ,అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవి వరించడానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులకు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ నేతలు పలువురు కలసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి కోలా ఆనంద్ ,ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీడీ బాలాజీ, ఎస్వీ రమణ, కొండేటి గోపాల్, జీవి అమర్నాథ్, ప్రజ్ఞశ్రీ, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, ఆర్ హరీష్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్, గరికపాటి రమేష్ బాబు, సొట్ట సుకుమార్, కనపర్తి ప్రసాద్, ఇమ్మడిశెట్టి మోహన్, కన్నా వెంకటేశ్వర్లు, లింగాబత్తిన గోపాల్, పెద్దపాలెం రవి ఆచారి, తానికొండ్ల భరత్ నాయుడు, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, అబ్బూరి పుల్లయ్య నాయుడు, ముప్పాల కుమార్ నాయుడు, సీనియర్ నేతలు నాగరాజు, కోలా గోవర్ధన్, అముదాల మునరాజ, యతీష్, బోనుపల్లి రవి, ధనుష్, శివా రెడ్డి తదితరులు కలసి కోలా ఆనంద్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధిని ఎవరు ఆపలేరు



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 22**
కావలి నియోజకవర్గంన్నీ అభివృద్ధి బటలో నడుపుతున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని ఎవరు ఆపలేరని మాజీ సర్పంచ్, మాజీ బోగోలు కోఆప్షన్ సభ్యులు ,సీనియర్ నాయకులు ప్యాట్రిక్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పై జరిగిన హత్యాయత్నం కి నిరసనగా శుక్రవారం బోగోలు బజార్లోని టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి మెతుకు వెంకట శేషయ్య ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాట్రిక్; మాట్లాడుతూ అన్నవరం దగ్గర ఉన్న కావ్య కృష్ణారెడ్డి; క్వారీలో;డ్రోన్ కెమెరాతో చిత్రీకరణలు చేయడం సబబు కాదని తెలిపారు. ప్రజాదరణ కలిగిన నాయకుడిన ఎవరు ఏమి చేయలేరని ఆయన చేస్తున్న మంచి కార్యక్రమాలే ఆయన్ని కాపాడుతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కావ్య కృష్ణారెడ్డి కొద్దిపాటి కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఇకపై ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే నియోజకవర్గ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి. మెతుకు వెంకట శేషయ్య,టిడిపి సీనియర్ నాయకులు దేవరాల తిరుపతి, కొల్ల రవీంద్రబాబు, గుండు బోయిన చెన్నయ్య, బచ్చు హరిబాబు, మద్దిలేటి సుందరం, అద్భుత రాజ్, మహిళ నాయకురాలు పార్వతి, మైనార్టీ నాయకులు షేక్ కరీం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించండి

### ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు స్వస్తి పలకండి

### పర్యావరణ పరిరక్షణ కాపాడండి




**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 22 :**
ప్రకృతి సహజత్వానికి, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు స్వస్తి ఫలకాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, మానవతా సంస్థ జిల్లా కార్యదర్శి, ఎస్ టి ఆర్ ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుండ్రాజు సుకుమార్ రాజు, ప్రతినిధులు రవి, రమేష్ లు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందూ బంధువులు భారత సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తొలి పండుగగా వచ్చే వినాయక చవితి సందర్భంగా గణేష్ బొమ్మలను విశేషంగా పూజించి నిమజ్జనం చేసే కార్యక్రమంలో మట్టి వినాయకులనే పూజించాలన్నారు. భక్తిశ్రద్ధలతో భారతీయ సంస్కృతితో మట్టి గణపతికి వినాయక పూజలు విశేషంగా జరిపి బొజ్జ గణపయ్య అనుగ్రహం పొందాలన్నారు. రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు స్వస్తి పలకాలన్నారు. ఏడాదికి ఏడాది పూజలు అందుకునే వినాయక బొమ్మలు విరివిగా పెరుగుతున్నాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలను వాడడం వల్ల ప్రకృతి నాశనం అవ్వడమే కాక, నిమజ్జనం సందర్భంగా జలచరాలు మృత్యువాత పడుతున్నాయి అన్నారు. కనక ప్రతి ఒక్కరు మట్టి బొమ్మలనే వాడాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల నివారణకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలి అన్నారు.

## కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 22,**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తో పాటు ఆలయ అర్చకులు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని వారి స్వగృహంలో శుక్రవారం కలసి ఆహ్వానించారు.ఈనెల 27 నుంచి వచ్చేనెల 16వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా వేదాశీర్వచనం అందించి తీర్దప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు టీడీపీ సీనియర్ నాయకులు మణినాయుడుతో పాటు పలమనేరు నాయకులు ఉన్నారు. అదేవిధంగా ప్రముఖ బోయకొండ ఆలయ ఈవో ఏకాంభరం సైతం మర్యాద పూర్వకంగా కలసి అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## వినాయక చవితి ఉత్సవాల ఎర్పాట్లు కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పత్రిక పకటన జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్



**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 22**
వినాయక చవితి మండపాల ఎర్పాటు చేసుకునేందుకు తప్పని సరిగా పోలీసు ఈ కింది నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలి. జిల్లా వ్యాప్తంగా వినాయక ఉత్సవ కమిటీల వారు పోలీస్ వారి యొక్క అనుమతి కొరకు రుసుము లేని సింగిల్ విండో విధానం ద్వారా చేసి మీ యొక్క ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి ఓటిపి ద్వారా లాగిన్ అవ్వాలి. లాగిన్ అయిన తరువాత అప్లికేషన్ లో ఉన్న కాలమ్స్ అని పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. దాని తరువాత మీరు పోలీస్ వారు వెరిఫై క్యూఆర్ కోడ్ డౌన్ లోడ్ చేసుకొని అందరికీ కనిపించే విధంగా మండపాల వద్ద అతికించాలి. క్యూఆర్ కోడ్ డౌన్ లోడ్ చేసుకొని సంబందిత పోలీసు స్టేషన్ లో మీ వివరాలు తెలియ చేయాలి. ఈ నెల 27.09.2025 న వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లాలో పందిళ్ళు/ మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించుకొవాలి. తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి. వినాయక విగ్రహాలు ఎర్పాటు చేసి పందిళ్ళు/మండపాలకు ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డులు,కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందవలెను. ప్రైవేట్ లేదా పంచాయతీ/మున్సిపాలిటీ కి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. దీంతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అధికారుల వద్ద నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు / మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా మరియు విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలోనూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ ఉండేలా జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహా నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. వినాయక చవితి పందిళ్ళు వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డిజేలు ఉపయోగించరాదు. అలా కాని పోలీసు వారి నిబంధనలు అధికమిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించడమైనది. ఇదిలా ఉంటే వినాయక పందిళ్ళు, విగ్రహం పెట్టే ప్రదేశాలు రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని ,పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది ప్రజలకు కలిగించరాదని మనవి చేయడమైనది. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు ఉత్సవ నిర్వాహకులు చూసుకోవాలి.. ఎద్దైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే... కమిటీ వారే పూర్తి భాధ్యత వహించాలి. పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి-నాయుడుపేట అర్బన్ సీఐ బాబి



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 22**
ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నాయుడుపేట పట్టణ సి.ఐ బాబీ అన్నారు.శుక్రవారం పట్టణం లోని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు అన్నారు.పట్టణంలోని రోడ్లపై అడ్డదిడ్డంగా ఆటోలో నుంచి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవనారు. ఆటో స్టాండ్ వద్ద నుండి సీరియల్ ప్రకారం ఆటోలు నడుపుకోవాలని సూచించారు. డ్రెస్ కోడ్ మెయింటెనెన్స్ చేయడంతో పాటు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి అన్నారు. నిబంధనలు పాటించిన వారిపై కేసులను మోదు చేస్తామని తెలియజేశారు.

## 68వ సారి రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు ఘనంగా సత్కరించిన కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు




**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 22**
సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు శుక్రవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో 68వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడును పలువురు రెడ్ క్రాస్ సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది సత్కరించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, మధుబాబు నాయుడు విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు రక్తదానం చేయడం ప్రారంభించి, ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో అందరి కంటే ఎక్కువ సార్లు రక్తదానం చేసిన మధుబాబు నాయుడు యువతకు ఆదర్శప్రాయుడిగా, రక్తదానానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని అభినందించారు. మధుబాబు నాయుడు ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఉత్తమ రక్తదాత అవార్డులు పొందరిని అన్నారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రతీ మూడు లేదా నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం తన అలవాటుగా మారిందని అన్నారు. రక్తదానాన్ని ఒక బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం మధుబాబు నాయుడు తలసేమియా డే కేర్ సెంటర్ లో రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు, టీం సేవియర్స్ అధ్యక్షుడు యన్ ప్రణీత్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ.చే "జన సురక్ష" కార్యక్రమం



**కావలి :పెన్ పవర్-( ఆర్సి ఇంచార్జ్) ఆగస్టు 22**
విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం కావలి పట్టణ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో " జన సురక్ష " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఎస్.బి.ఐ.డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, నెల్లూరు ఆర్.బి. ఓ.ఎస్. బి.ఐ.రీజినల్ మేనేజర్ మురళి నాయక్, నెల్లూరు ఆర్. బి. ఓ. ఎఫ్.-1 మేనేజర్ పి. మల్లికార్జున్ బాబు, కావలి టౌన్ బ్రాంచ్ మేనేజర్ రమేష్ లు పాల్గొని, వినియోగదారులకు జీవన్ సురక్ష పథకం ను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రిసురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన,వంటి పథకాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకాలను కలిగి ఉంటే ఎదయినా అవసరం ఏర్పడినప్పుడు, ప్రమాదం ఏర్పడినప్పుడు వెంటనే ప్రమాదబీమా కింద రు. 2,లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే జన్ ధన్ ఖాతాలు తెరచి, 10 సంవత్సరాలు పూర్తి అయిన వారందరు తప్పని సరిగా రీ ఈ కెవైసి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఐ చీఫ్ మేనేజర్ లోకనాథం, మెప్మా సి ఎం. ఎం.భారతి, వెలుగు ఏపీఎం పీ.వీ కృష్ణారావు. పెన్షనర్స్ అసోసి యేషన్ సెక్రటరీ: కె. హరినారప రెడ్డి, విశ్వో దయ స్కూల్ హెడ్. మాస్టర్ పి.లక్ష్మి మాధవి, టి.శ్రీనివాసరావు, ప్రకాశ్రావు, స్టాఫ్ జ్యోష్న, భువనేశ్వరి, వెంకయ్య, కిరణ్, చక్రపాణి,బ్యాంకు ఖాతా దారులు, బ్యాంకు విశ్రాంత సిబ్బంది, పొదుపు మహిళలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలి -చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు




**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 22,**
చిత్తూరు జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం,చేసిన వారు,చేయించుకున్న వారు,ప్రోత్సహించిన వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు చిత్తూరు డివిజనల్ అధికారి అధ్యక్షతన లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమము,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 రూల్స్ 1996 పై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్తూరు ఆర్డీవో మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తిని మెరుగు పరచడానికి పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల వారు సహాయ సహకారాలను అందించాలని తెలిపారు.నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.లింగనిర్ధారణ నిషేధ చట్టం,భేటీ బచావో బేటి పడావో,సేవ్ ద గర్ల్ చైల్డ్ మొదలగు కార్యక్రమాలపై వైద్యాధికారులు తోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని కోరారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లను కనిపెట్టేందుకు చేపట్టే డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణకు పోలీస్ శాఖ,స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు.డి.ఎల్.ఎస్.ఏ.జడ్జి భారతి మాట్లాడుతూ... దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న భ్రూణహత్యలు, పౌష్టికాహార లోపాలు, అనారోగ్యం, అవిద్య, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి బాలికల సమస్యలపై మరింతచిత్తశుద్ధితో పాటుపడాలి,లింగదుర్విచక్షణను రూపుమాపాలన్నారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో బాలికలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి.విద్యతో పాటు క్రీడలు,కళల సాంకేతిక రంగాల్లో రాణించినప్పుడే సమగ్రఅభివృద్ధిసాధ్యమవుతుంది. ఇందుకోసం ప్రభుత్వాలతో పాటు సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవతీసుకుంటేనేబంగారుతల్లికి భరోసా దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి మూర్తి,ఐసీడీస్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, డిసిపిఓ సుబ్రహ్మణ్యం, డివిజన్ పరిధిలోని సీడీపీఓ,ఐసీడీఎస్ సూపర్వైజర్స్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామవార్డు సచివాలయాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్స్ సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.


# సబ్ ట్రెజరీ ఉద్యోగిపై వచ్చిన ఫిర్యాదులపై జిల్లా అధికారుల విచారణ

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 22**

పలమనేరు పట్టణం లోని సబ్ ట్రెజరీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే ఓ ఉద్యోగిపై పట్టణానికి చెందిన పలుసంఘ నేతలతో పాటు,ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది సైతం జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం జిల్లా అధికారులు ఏ.టి.ఓ.వాసుదేవన్ తమ సిబ్బందితో కలిసి ఇక్కడ కార్యాలయంలో సమగ్ర విచారణ చేపట్టారు.ట్రెజరీలో ఓఉద్యోగిపై మున్సిపాలిటీ సిబ్బంది, పెన్షనర్ల అసోసియేషన్ సంఘం,ఏపీ ఎన్జీవో సంఘం,పాలిటెక్నిక్ సిబ్బంది,పలుశాఖల ఉద్యోగులు ఉమ్మడిగా అయనపై అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేశారు.అలాగే ఇక్కడి సిబ్బందిని సైతం ఇబ్బందులు పెట్టడంపై విచారణ జరిపారు.

**నేను లోకల్,నన్నేమీ చేయలేరు**

సీనియర్ అసిస్టెంట్ గా వ్యవహరిస్తున్న ఉద్యోగి నేను లోకల్ అంటూ రిటైర్డ్ ఉద్యోగుల ముందే ఎస్టీఓపై చిందులు తొక్కిన విషయాన్ని కూడా ప్రస్తావన తీసుకొచ్చారు.ఉద్యోగి ఎస్టిఓపై,ఎందుకు ఇలా ప్రవర్తించాల్సి



వస్తుందని కూడా విచారణలో తేలాల్సి ఉంది.కాగా కార్యాలయానికి వచ్చే ఉద్యోగస్తులపై మరియు రిటైర్డ్ ఉద్యోగులపై సైతం చిందులు వేయడం కేకలు పెట్టడం, అమర్యాదగా మాట్లాడుతూ సవాళ్లు విసరడం,ఆగ్రహాలు వ్యక్తం చేయడం పై విచారణ జరిగింది. అంతేకాకుండా ఇతనిపై ఇప్పటికే సరిగా బాధ్యతలు నిర్వహించక పోవడం,నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అధికారులు పలమార్లు సస్పెండ్ చేశారని తెలిసిందే.ఈ విషయం కార్యాలయము నుంచి సమాచారం లీక్ చేయడం మసక బారుతున్న కార్యాలయం ప్రతిష్టను దిగజార్చుడం,ఇటువంటి వి అనేకమార్లు హెచ్చరించినా మార్పు రాని కారణంగా ఫిర్యాదులు చేశామని, దీంతో విచారణ నిమిత్తం ఏ.టి.ఓ.వాసుదేవన్, ఎస్.టి.ఓ.రెడ్డిభాస్కర్, సీనియర్ అకౌంటెంట్ సురేష్ రాజ్ ఫిర్యాదు దారులను, స్థానిక సిబ్బందిని విచారణ జరిపి చర్యలు నిమిత్తం నివేదికను జిల్లా అధికారి దృష్టికి సమర్పిస్తున్నట్లు తెలిపారు.అయినా జిల్లా అధికారి కూడా ఇతనితో సన్నిహితంగా ఉంటూ ఇదివరకే ఇతనిపై అందిన ఫిర్యాదులను పక్కన పెట్టాడని కూడా తెలుస్తోంది.ఇటువంటి సీనియర్ అసిస్టెంట్ వ్యవహార శైలి సరిగా లేదని,సహ ఉద్యోగులే కాకుండా ఇతరులు కూడా ఫిర్యాదులు చేయడంపై ఖచ్చితంగా ఇతనిపై శాఖాపరమైన చర్యలతో పాటు సస్పెండ్ చెయ్యాలని పలువురు అంటున్నారు.ఈ విషయమై తదుపరి జిల్లా అధికారి నుండి సమాచారం అందాల్సి ఉందని అధికారులు అంటున్నారు.

## డివిజన్ వన్ శానిటేషన్ విభాగాన్ని ఆకస్మికంగా సందర్శించిన మున్సిపల్ చైర్మన్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 22:**

శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డివిజన్ వన్ శానిటేషన్ విభాగాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన సానిటరీ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తమ పనిలో ఎదురవుతున్న పలు సమస్యలను, అవసరాలను చైర్మన్ షేక్ రసాని దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సిబ్బంది చెప్పిన సమస్యలను శాసనసభ్యులు మరియు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణంలో పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. వారి సంక్షేమం కోసం మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణారావు, మేస్త్రీలుసిబ్బంది ఉన్నారు.

## బాపట్ల బదిరుల పాఠశాలలో చిరంజీవి జన్మదిన వేడుకలు..

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 22**

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శుక్రవారం బాపట్లలోని బదిరుల పాఠశాలలో జనసేన, అఖండ పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా బదిరుల పాఠశాలలో విన్నకోట సురేష్ కేక్ కట్ చేసి విద్యార్థులకు, జనసేన కార్యకర్తలకు, చిరంజీవి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అఖండ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 'కామాక్షి దేవరాజు' అద్దె ఇవ్వడు, ఖాళీ చేయడు భవన యజమాని గగ్గోలు

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 22**

చీరాలలోని కామాక్షి హాస్పిటల్ ఎం.డి తాడివలస దేవరాజు తనకు ఏడాదికాలంగా కోటి రూపాయలకు పైగా అద్దె బకాయి పడడమే కాకుండా భవనాన్ని కూడా ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆ ఆసుపత్రి ఉన్న గణేష్ టవర్స్ యజమాని బుర్ల వెంకటరావు శుక్రవారం మీడియాకు చెప్పారు.అంతేగాక వాస్తవాలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో తనపై దేవరాజు దుష్ప్రచారం సాగిస్తున్నాడన్నారు.తన భవనాన్ని కూడా కబ్జా చేసే ఎత్తుగడలు ప్రారంభించాడని ఆరోపించారు.అగ్రిమెంటు గడువు ముగిసినా,తను రెన్యువల్ చేయకపోయినా అక్రమంగా తన భవనంలో ఉంటున్న కామాక్షి హాస్పిటల్ ను ఖాళీ చేయించాలని,తనను బెదిరింపులకు గురి చేస్తున్న దేవరాజు పై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# హత్య రాజకీయాలకి పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యేను వెంటనే అరెస్టు చేయాలి

### *టిడిపి నాయకులు ఉప్పాల జాలారావు*



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 22**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే కావలిలో హత్య రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని సిరిపురం గ్రామ టిడిపి నాయకులు ఉప్పాల జాలారావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి నిరసనగా శుక్రవారం సాయంత్రం కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సిరిపురం, నారాయణపురం, గ్రామంలోని ప్రజలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పాల జాలారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి చెందిన అన్నవరం క్వారీలో మాజీ ఎమ్మెల్యే కొంతమందిని రౌడీలను,తన అనుచరులను తో డ్రోన్ కెమెరా ద్వారా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆచూకీ తెలుసుకొని హత్య చేయించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. గత 10 సంవత్సరాలుగా మీరు చేసిన అరాచకాలు దౌర్జన్యాలు ప్రజలందరూ గమనించి 30 వేల పైచిలుక ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని గెలిపించారు అని ఆయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కావలి ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. అది చూసి మీరు ఓర్చుకోలేక ఈసారి లక్ష ఓట్ల తో ఓడిపోతానని భయంతో ఇటువంటి దాడులకు పాల్పడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ హత్య ప్రయత్నం చేసిన ప్రధాన సూత్రధారైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు రాంప్రసాద్ , గోవర్ధన్ , పెంచల ప్రసాద్ నాయుడు, పరుసు తిరుపతి, ప్రసాదు, కోటేశ్వరరావు, రామారావు, రవి, సురేష్, హరి, మల్లికార్జున, ప్రవీణ్, రాఘవేంద్ర, మహేష్, జక్కంపూడి రవి, దయాకర్ నాయుడు, మహిళలు అంజలి, సులోచనమ్మ, శంకరమ్మ, సునీత, కోటమ్మ, టిడిపి నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నరసరావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

### *రూ. 4కోట్ల నిధులు ఇవ్వాలని రాష్ట్రం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను కోరిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు*





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 22**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం రాష్ట్రం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, మరమ్మతుల కోసం అవసరమైన నిధుల విడుదల కోసం ఎమ్మెల్యే ఈ సందర్భంగా మంత్రిని కోరారు. నరసరావుపేట మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన మరియు ప్రజల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి నిధులు కీలకమని డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంత్రికి వివరించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు మరమ్మతులకు తక్షణ నిధుల అవసరాన్ని ఆయనకు చెప్పారు. ఈ విజ్ఞప్తికి మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు అని అన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రతిపాదనను పురపాలక శాఖకు పంపించాలని మంత్రి ఎమ్మెల్యేను కోరారు. ఈ ప్రతిపాదన ఆధారంగా నిధుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారన్నారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధికి ఈ నిధులు కీలకమని ఈ సమావేశం ఫలప్రదంగా జరిగినట్లు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. త్వరలోనే అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి పురపాలక శాఖకు సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ చర్యలు నరసరావుపేట పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడంలో దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పేట పట్టణంలో అక్రమ నిర్మాణాల తొలగింపు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 22**

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నరసరావుపేట సెంటర్ నుంచి బైపాస్ వరకు ఉన్న రోడ్డుపై అక్రమంగా నిర్మించిన దుకాణాలు, ఇతర నిర్మాణాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగం నిర్ణయించింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఈ ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ ఆదేశాల మేరకు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ రోజు నరసరావుపేట సెంటర్లోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు. ఈ చర్య వల్ల పాదచారులు, వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, పట్టణాన్ని మరింత సురక్షితంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ప్రత్యేక కార్యదర్శి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 22**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి శుక్రవారం ఏపీ పర్యావరణం, అడవులు, సైన్స్ - టెక్నాలజీ శాఖ ప్రత్యేక కార్యదర్శి అనంత రాము కుటుంబ సమేతంగా వచ్చారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి, స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వినాయక చవితి మండపాలపై ప్రజలకు అవగాహన



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 22 :**

శ్రీకాళహస్తి టూ టౌన్ పరిధిలోని వీఎంపల్లి వద్ద సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి విగ్రహాలు, మండపాల ఏర్పాట్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండపంలో గాని, ఊరేగింపు సమయంలో గానీ ఎటువంటి అశ్లీల నృత్యాలు ప్రదర్శించడం, డీజేలు పెట్టడం నిషేధం అన్నారు. నిమజ్జన సమయంలో మద్యం తాగడం వంటివి ఉండరాదని హెచ్చరించారు.

## 2000 ఎకరాల్లో భూ సర్వే చేపడుతాం : ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 22 :**

తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామసభనిర్వహించారు. దాదాపు 2000 ఎకరాలలో రీసర్వే నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో నెలకొన్న భూ రెవెన్యూ సమస్యలను రానున్న 45 రోజుల్లో పరిష్కారం చూపుతామని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను ఫీల్డ్ స్థాయిలో సర్వే చేసి పరిష్కారం చూపి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## చిరంజీవి సేవ సంఘం ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుక

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 22**

సినీ పరిశ్రమలో ఓ మార్క్, డాక్టర్ పద్మభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి70వ పుట్టినరోజు వేడుక సూళ్లూరుపేట పట్టణంలో శుక్రవారం చిరంజీవి సేవ సంఘం ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. అభిమానుల సమక్షంలో సేవా సమితి సభ్యులు, అధ్యక్షులు భాష ఆధ్వర్యంలో వినాయకుడి గుడి సెంటర్ వద్ద కే కోసి జన్మదిన వేడుకను జరుపుకున్నారు. సేవా సంఘం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.15 ఏళ్లుగా ప్రతి ఏటా పుట్టినరోజు నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భాష తెలిపారు. జన్మదిన జరుపుకున్న చిరంజీవి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటి, ప్రభు, సూరి, తేజ, పద్మజ, రియాజ్, బాలాజీ, ఫయాజ్, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కారంపూడి లో ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు







**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 22**

మెగాస్టార్.డా.చిరంజీవి గారి 70వ జన్మదిన వేడుకలు ఈరోజు అనగా శుక్రవారం ఉదయం గం.11:30 ని లకు కారంపూడి బస్టాండ్ సెంటర్లో గల శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహం వద్ద,మెగా అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించడం జరిగినది. మొదటగా శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహానికి భారీ పూల దండను వేసి, తదుపరి చిరంజీవి గారి బర్త్ డే కేకును కట్ చేసి అభిమానులకు పంచి, అటుపిమ్మట చిరంజీవి గారి జీవన ప్రస్థానం గూర్చి స్థానిక అభిమాన సంఘ నాయకులు ప్రసంగించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నా అమర సైదారావు, టౌన్ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి బూస రామాంజనేయులు, తెలగనేని లక్ష్మయ్య,గణితి అమరయ్య, కారంపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేసానిపల్లి కృష్ణ బాబు, పెండ్రత్రి నాగేంద్రబాబు, యువ వ్యాపారవేత్తలు మొహమాటం శివ బాబు, బండారు వీరేశ్వర రావు, ఎస్ఎంకె నాయుడు, మిరియాల వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు,కోరే సత్యం,తోట రంగారావు,చలవాది సాయి, తోట అల్లయ్య,నున్న జనార్దన్, చింతపల్లి రామ్మూర్తి, రావు దోర్నాల నాగిరెడ్డి,లింగాల శ్రీను, వడ్లముడి హనుమంతరావు, బడిగాడుగల పేరయ్య, బాను ,మణి,నరేంద్ర,వీరస్వామి, తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మెగా అభిమానులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడమైనది.


## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 22:**

గుంటూరు పట్టణ వాస్తవ్యులు భవాని ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లూరి నాగేశ్వరరావు జిల్లా "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,విశ్రాంత ఉపాధ్యాయులు కొడాలి లక్ష్మీ కాంతా రావు అభ్యర్ధన మేరకు భట్టిపోలు మండలంలోని వెల్లటూ రు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ల యిన ఎంపీపీఎస్ వెల్లటూరు(జి సి), ఎంపీపీఎస్ వెల్లటూరు (ఎల్ ఈ),ఎంపీపీ ఎస్ వెల్లటూరు(హెచ్ డబ్ల్యు)మరియు ఎంపీపీ ఎస్ భట్టిప్రోలు (ఎంజీఎస్) పాఠశాలలలోని విద్యార్థులకు స్టీలు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాద్యాయులు కే.అరుణ కుమారి, వి.సురేష్ కుమార్,జెపి పున్నయ్య, తదితర ఉపాధ్యాయులు మరియు,గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు,శుభ్రత. ఆరోగ్యం,నీటి విని యోగం,ప్లాస్టిక్ నిషేధంలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమము చేపట్టినట్లు దాత యన్.నాగేశ్వరరావు తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాల నివారణకు సాంకేతికత ఎంతో అవసరం..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 22**

సమాజంలో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాలను నివారించడానికి సాంకేతికత ఎంతో ఉపయోగ పడుతుందని కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు. శుక్రవారం కర్లపాలెం లో డ్రోన్ సహాయంతో నిర్మానుష ప్రదేశాలలో వ్యక్తుల సంచారం ట్రాఫిక్ నియంత్రణ, బహిరంగ మద్యపానం వంటి వాటిపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి నేరాలయినా సరే సాంకేతికత సాయంతో అరికట్టవచ్చుననీ తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను డ్రోన్ సాయంతో ఆయన వీక్షించారు.

## పందిళ్ళపల్లి పంచాయతీలో ఫాగింగ్




**వేటపాలెం,పెన్ పవర్, ఆగస్టు 22**

మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీలో శుక్రవారం దోమలు ఇతర కీటకాలను నియంత్రించేందుకు ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ ఎంపీడీవో వై రాజేష్ బాబు సూచన మేరకు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఫాగింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో దోమల పెరుగుదలను నియంత్రించేందుకు పొగ రూపంలో మందును గ్రామంలోని పలు వీధుల్లో చెల్లించడం జరిగిందన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోలకం చంద్రశేఖర్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైకల్యం రీ అసెస్మెంట్ లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది

**వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించలేదు**

**వికలాంగుల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు**



**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 22**

నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా విమర్శ అనర్హుల పేరిట పెన్షన్లు ఏరివేత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పునరాలోచించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా అన్నారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకల్యం రీ అసెస్మెంట్ లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు ఫలితంగా అర్హులైన అనేకమంది దివ్యాంగులు పెన్షన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లను రీవేరిఫికేషన్ చేయాల్సివస్తే రాష్ట్ర మెడికల్ బోర్డు అథారిటీకి మాత్రమే ఉంటుందని అన్నారు ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 54 సైతం ఉందన్నారు ప్రభుత్వం తీసుకున్న హడావుడి నిర్ణయాల వలన అర్హులైన వికలాంగులకు అన్యాయం జరుగుతుందన్నారు. అనుభవము అర్హత లేని వైద్యుల చేత సదరం సర్టిఫికెట్లు రీ అసెస్మెంట్ చేయించడం కరెక్ట్ కాదన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో 95,000 పెన్షన్లు వివిధ కారణాలతోతొలగించారన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన విధానం అనుసరించకుండా 1,8,000 పెన్షన్లు అనర్హుల్గా తేల్చటం అన్యాయం అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలసిన చేసి అర్హులైన దివ్యాంగులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.

## సినీ చరిత్రలో చిరు అధ్యాయం సువర్ణలిఖితం -ఎమ్మెల్యే నసిర్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.22**

నటుడిగానే కాకుండా సమాజ సేవకుడి ఆదర్శం తెలుగు సినిమాను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నటుడు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నియోజకవర్గంలో ఘనంగా చిరు జన్మదిన వేడుకలు తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అధ్యాయం సువర్ణలిఖితమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని కొనియాడారు. పాతతరం, కొత్తతరానికి వారధిగా తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. వెండి తెరపై చిరంజీవి స్టెప్పులకు ఉర్రూతలూగని వారంటూ లేరని, అందరూ ఆయన అభిమానులేనని పేర్కొన్నారు. కేవలం నటుడుగానే కాకుండా బ్లడ్ బ్యాంక్ ద్వారా వేల మందికి సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడని చెప్పారు. స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి నలుగురిలో ఒక్కడిలా కాకుండా నలుగురికీ తానే మార్గదర్శకునిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని అన్నారు. చిరంజీవి వ్యక్తిత్వం, సహనం ఆయనకు కీర్తిని సంపాదించిపెట్టాయని తెలిపారు. చిరంజీవి సినిమా అంటే ఒక ఎమోషనల్ అని, అది కేవలం రెండున్నర గంటల సినిమా మాత్రమే కాదని అన్నారు. ఆయన సినిమాలు వినోదమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 29వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 22**

మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణమాసం 29వ రోజు శుక్రవారం తూనుగుంట్ల వంశీకృష్ణగౌతమి దంపతులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువై ఉన్న పార్వతి అమ్మవారి సన్నిధిలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూరెల అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ మరియు సత్సంగము జరిగినది. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభం శుక్రవారం అలాగే చివరి రోజు కూడా శుక్రవారం రావటం చాలా విశేషం. విశ్వశాంతి కొరకు శుక్ర వారోత్సవ కమిటీ వారి సహాయ సహకారాలతో కంచిలో కొలువై ఉన్న కామాక్షి అమ్మవారి యొక్క అనుగ్రహం పొందిన మూక శంకరులు అందించిన మూకపంచ శృతి లోని పాదార వింద శతకం పారాయణ మరియు ఆర్గళాదేవి స్తోత్రము నారాయణ పంచాక్షరి మరియు చంద్రశేఖర అష్టకం పారాయణ ఇంటింటా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకరించిన అన్ని కుటుంబంలో వారికి మరియు మాటూరు స్వరూప, గృహలక్ష్మి, మద్దుల నలిని, ఎందురి సూర్యప్రభ, దర్శి శశికళ, బూరెలు ధనలక్ష్మి, సుజాత, టీ కన్యాకుమారి, శ్రీవాణి, బూరెల హేమ పద్మ, ఈ నాగరాజా టి సుజాత, లక్ష్మీపార్వతి, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 22**

నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదెల శివశంకర వరప్రసాద్ (చిరంజీవి) జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా చిరంజీవి సీనియర్ అభిమాని షేక్ రసూల్ ని జనసేన నాయకులు మరియు వీర మహిళలు ఘనంగా సత్కరించారు.తదుపరి అయన మాట్లాడుతూ చిన్న స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ తన అద్భుతమైన నటన, వినూత్న ఫైట్స్, డాన్స్, డిస్కో, బ్రేక్ మాస్, విభిన్న క్యాస్ట్యూమ్స్ తో తెలుగు సినీ పరిశ్రమలో ఐదు దశాబ్దాలుగా మెగాస్టార్గా వెలుగొందుతూ, విశ్వరూప నటనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన చిరంజీవికి నరసరావుపేట జనసేన తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జివిఎస్ ప్రసాద్, రంగిశెట్టి రామకృష్ణ, అచ్చుల సాంబశివరావు, షేక్ అష్రఫ్, ఆర్కె యాదవ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, దమ్మవలం కొండలు, కృష్ణంశెట్టి ఏడుకొండలు, చిందుకూరి శ్రీనివాసరావు, అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, పసుపులేటి పార్థసారథి, అడపాల వెంకటేశ్వర్లు, తెడ్ల వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, షేక్ మహబూబ్ బాషా, గొట్టిపాటి శివ, మల్లెపూల దుర్గాకుమారి, అంబటి రేణుక, జక్కం నిర్మల, జడ శ్రావణి, క్రోసూరి మాధవి, యనమల కొండలు, మధు, గురజాల వాసు, ఆళ్ల శ్రీకాంతు, ఏ హనుమంతరావు, మిరియాల సోమశంకర నాగ్, వనపర్తి విష్ణు, నక్క గోపి, నాగరాజు, బెల్లంకొండ సత్యనారాయణ (ఆర్ ఎం పి), బెల్లంకొండ ఈశ్వరరావు, గోలి అంకారావు, అడపాల శ్రీనివాసరావు, అడపాల శేషు, ఆకుల శేషయ్య, బత్తుల దుర్గాప్రసాద్, రామిశెట్టి అనిల్ కుమార్, జూపల్లి కోటేశ్వరరావు, కొమ్మవరపు మల్లికార్జునరావు, దేవయ్య, ఢిల్లీ నాయుడు, పానాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఆర్ఎంపీపిఎంపి సంఘాల సమైక్య ఆత్మీయ సమావేశం-కొండి శెట్టి సురేష్ బాబు



**పెన్ పవర్, గుంటూరు,ఆగస్ట్.22**

శనివారం 23/8/.25 విశాఖపట్నం డాబా గార్డెన్ ప్రెస్ క్లబ్ నందు, 4 గం కు ఏపీ అన్ని ప్రాంతాలనుండి ముక్య నాయకులతో గ్రామీణ వైద్యుల సమస్య ల పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగింది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలియ చేశారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు అన్ని సంఘాలు నాయకులను ఆహ్వానించటం జరిగింది అలాగే వివిధ ఏరియా ల నుండి తెలుగు రాష్ట్రాల్లో ఒరిస్సా రాష్ట్ర నుండి నాయకులు, పాల్గొంటారు తెలియజేస్తూ ప్రభుత్వం జి ఓ.,429 జి ఓ., 465 ల జి వో లను అమలు చేస్తే చాలు అని ప్రభుత్వం కు మరొక సారి గుర్తు చేశారు,. గ్రామీణ వైద్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు జిల్లా కమిటీ నాయకులు ఆర్ ఎస్ నాయుడు వివిధ ప్రాంతాల నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు ప్రధమ చికిత్స చేస్తూ జీవనం సాగిస్తున్నారని అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల కు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి నేడు జాతీయ ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు ముందుకు రావడం హర్షణీయం అని కొనియాడారు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకురాష్ట్రం లో అన్ని సంఘాలు తో కలిసి అన్ని విధాలుగా కృషి చేయుచున్నామని కేంద్రం కార్య లయం విజయవాడ లో ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నగర పాలక కార్మికులకు మరియు ఉద్యోగులకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.22**

కార్మికులు మరియు ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చని కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే ఆర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాదిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాషా, కార్మిక సంఘాల నాయకులూ ఈ.మధుబాబు, ఎస్.శంకర్రావు, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.